Web & Epaper : www. aksharasodhana.com

# అక్షర శోధన

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

తెలుగు దినపత్రిక

ఆదివారం, 22 డిసెంబర్ 2024 సంపుటి : 01 సంచిక : 325 పేజీలు : 4 వెల : 2/-  Web& Epaper : www. aksharasodhana.com

## రైతు భరోసాపై చర్చ




హైదరాబాద్: ఏడో రోజు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రారంభం కాగా, స్పీకర్ అనుమతితో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతు భరోసాపై స్వల్పకాలిక చర్చ ప్రారంభించారు. రైతు భరోసా విధివిధానాలపై సూచనలు ఇవ్వాలని మంత్రి తుమ్మల సభ్యులను కోరారు. సంక్రాంతి పండుగ నాటికి రైతు భరోసాపై విధివిధానాలను ఖరారు చేసి, ఆ తర్వాత రైతు భరోసా చెల్లింపులు చేస్తామని మంత్రి ప్రకటించారు. శాసనమండలి ముందుకు నాలుగు సవరణ బిల్లులు వచ్చాయి. జీహెచ్ఎంసీ, మున్సిపాలిటీల సవరణ బిల్లులు, పంచాయతీ రాజ్ సవరణ బిల్లు, భూ భారతి సవరణ బిల్లులు వచ్చాయి. ఇక హైదరాబాద్ అభివృద్ధిలో ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. హైదరాబాద్‌లో ఏడాదిలో మౌలిక వసతుల కల్పనపై చర్చించాలని తీర్మానం ఇచ్చింది. మహాలక్ష్మీ పథకంపై చర్చించాలని బీజేపీ వాయిదా తీర్మానం ఇచ్చింది.

# సీఎం రేవంత్ వైల్డ్ ఫైర్

### -బయటకు వచ్చిన తర్వాత కూడా కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపారని ఆగ్రహం



**హైదరాబాద్** సంధ్య థియేటర్ ఘటనపై అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఓ సినీనటుడిని అరెస్ట్ చేస్తే ఇంత రాద్ధాంతం చేస్తున్నారని రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని చెప్పుకొచ్చారు. పుష్ప 2 ప్రీమియర్ షో కోసం సినిమా బృందం అప్లికేషన్ పెట్టుకుంటే పోలీసులు తిరస్కరించారు. సంధ్య థియేటర్ దగ్గర ఒకటే దారి ఉందని హీరో, హీరోయిన్లు రావటం వల్ల అభిమానులను కంట్రోల్ చేయలేమని పోలీసులు స్పష్టంగా తెలియజేశారని చెప్పుకొచ్చారు. అయినా సరే డిసెంబర్ 4న హీరో, హీరోయిన్లు థియేటర్‌కు వచ్చారు. హీరో కారులో వచ్చి సినిమా చూసి సైలెంట్‌గా వెళ్లిపోతే సరిపోయేదని కానీ రోడ్డు షో చేసుకుంటూ రావటం వల్లే ఇంతా ఘోరం జరిగిందని రేవంత్ రెడ్డి వివరించారు. హీరో థియేటర్‌లోకి వెళ్లే సమయంలో అభిమానులు ఒక్కసారిగా ఆయనను చూసేందుకు ఎగబడ్డారని ఆ సమయంలో హీరో ప్రైవేటు సైన్యం సుమారు 50 నుంచి 60 మంది బౌన్సర్లు అభిమానులను ఇష్టారీతిన తోసేశారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదే తోపులాటలో హీరో బాల్కనీలోకి వెళ్లి కూర్చోగా టికెట్లు కొన్నవాళ్లు, కొనని వాళ్లు అందరూ కలిసి థియేటర్ లోపలికి ఎగబడ్డారు. అప్పటికే థియేటర్ బయట తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో రేవతి, తన కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారని అది చూసి పోలీసులు వాళ్లను బయటకు తీసుకొచ్చి సీపీఆర్ చేశారని కానీ అప్పటికే ఆ మహిళ ప్రాణాలు కోల్పోగా, పిల్లాడు కోమాలోకి వెళ్లిపోయాడని పేర్కొన్నారు. తొక్కిసలాటలో కన్నబిడ్డను పట్టుకుని తల్లి చనిపోయిందని కుమారుడు ఇప్పటికీ చావుబతుకుల్లో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. బయట నెలకొన్న పరిస్థితులను గమనించి పోలీసులు ఆ హీరోను తిరిగి పంపించాలని థియేటర్ యాజమాన్యానికి చెప్తే పట్టించుకోలేదని పోలీసులను కూడా లోపలికి వెళ్లనివ్వలేదని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. అప్పటికీ డీసీపీ హీరో దగ్గరికి వెళ్లి బయట పరిస్థితి చేయిదాటిపోయిందని మీరు వెంటనే తిరిగి వెళ్లిపోవాలని చెప్తే సినిమా అయ్యేంత వరకు ఉండి వెళ్తానంటూ అక్కడే కూర్చున్ననాడని చెప్పుకొచ్చారు. ఇప్పటికిప్పుడు వెళ్లకపోయే అరెస్ట్ చేసి జైలుకు తీసుకెళ్లాల్సి వస్తుందని డీసీపీ హెచ్చరిస్తే అప్పుడు ఆయన వెళ్లిపోయేందుకు సిద్ధమయ్యాడన్నారు. ఆ వెళ్లిపోవటం కూడా సైలెంట్‌గా కారులో కూర్చొని వెళ్లకుండా రూఫ్ టాప్‌లో నుంచి అభిమానులకు అభివాదం చేసుకుంటూ వెళ్లాడని రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సినీ

2లో..

## రైతు భరోసాపై క్లారిటీ ఇవ్వండి

### - రైతుభరోసాపై అసెంబ్లీలో చర్చ - ప్రభుత్వానికి కేటీఆర్ ప్రశ్న
### - ఏ పంటలకు ఇస్తారో చెప్పాలన్న కేటీఆర్



**హైదరాబాద్** రైతుభరోసా పథకం అమలుపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. ఈ సంక్రాంతి నుంచి రైతుభరోసా పంట పెట్టుబడి సాయం అందిచనున్నట్లు మంత్రి తుమ్మల ప్రకటించారు. సాగులో ఉన్న భూములకు రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. గతంలో సాగులోని భూములకు సైతం రైతుబంధు అమలు చేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. తమ ప్రభుత్వంలో మాత్రం సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతుభరోసా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఇక చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యుడు కేటీఆర్ ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. రాష్ట్రంలో రైతుబంధు పథకం ప్రవేశపెట్టిన తరువాతే సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగు పెరిగిందన్నారు. అదనంగా కోటి ఎకరాల సాగు విస్తీర్ణం తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించటాన్ని తాము స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే పంట పెట్టుబడి సాయం ఎన్ని పంటలకు ఇస్తారు? ఏయే పంటకు ఇస్తారో? సభలో ప్రకటించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పత్తిలాంటి పంటలు ఒకటే సీజన్ పండుతుందని.. వాటికి పంట పెట్టుబడి సాయం ఎలా ఇస్తారో చెప్పాలన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన రైతుబంధుపై కూడా సమగ్రంగా చర్చ జరగాలని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతు ఆత్మహత్యలు తగ్గాయని గుర్తు చేశారు. దేశంలో రైతులకు పంట పెట్టుబడి సాయం అందించిన తొలి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. ప్రస్తుతం కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కూడా రైతు బంధుకు కాపీ అని వ్యాఖ్యనించారు. కేటీఆర్ ప్రశ్నలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమాధానమిచ్చారు. రైతు భరోసా విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రకటించారు. ప్రజలు, ప్రతిపక్షం సూచనల ప్రకారం విధివిధానాలను త్వరలోనే ఖరారు చేస్తామని చెప్పారు. ప్రస్తుతం

2లో..

# టాలీవుడ్ పై 'పుష్ప 2' ఎఫెక్ట్

### - బెనిఫిట్ షోలు ల్లేవ్, టికెట్ రేట్లూ పెరగవ్



**హైదరాబాద్** సంధ్య 70 ఎంఎం థియేటర్ వద్ద పుష్ప 2 ప్రీమియర్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన రేవతి కుటుంబానికి తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. తొక్కిసలాటలో తీవ్ర అస్వస్థతకు గురై కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్ ను చూసేందుకు మంత్రి కోమటిరెడ్డి సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రికి వెళ్లారు. బాలుడు శ్రీ తేజ్ తండ్రికి రూ. 25 లక్షల చెక్ అందించారు మంత్రి కోమటిరెడ్డి. శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి బాలుడి తండ్రికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 25 లక్షల చెక్ అందించారు. శ్రీ తేజ్ కుటుంబానికి అన్ని రకాల సహాయం అందిస్తామని కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.

**- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కామెంట్స్**

డిసెంబర్ 4న పుష్ప-2 ప్రీమియర్ బెనిఫిట్ షో చూడటానికి వెళ్లిన సమయంలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం బాధ కలిగించింది. వారి కుమారుడు శ్రీ తేజ్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కొడుకు కోరడంతో రేవతి కుటుంబం సినిమా చూసేందుకు వచ్చారు. హీరో అల్లు అర్జున్ సంధ్య థియేటర్ కు రావడంతో తోపులాట జరిగింది. హీరో వచ్చిన సమయంలో ఆయన బౌన్సర్లు ప్రేక్షకులు, అభిమానులు అందరినీ తోసేశారు. పోలీసులు వద్దని చెప్పినా, హీరో కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపుకుంటూ వెళ్లడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. శ్రీ తేజ్ ఆహారం తీసుకునే పరిస్థితి లేదని డాక్టర్లు తెలిపారు. రేవతి ఆత్ కు శాంతి కలగాలి. పోలీసులు పర్మిషన్ రిజెక్ట్ చేసిన తర్వాత అల్లు అర్జున్ రావడం వల్ల ఇబ్బందులు తలెత్తాయి. రేవతి భర్త భాస్కర్ కు

2లో..

## ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకపోతున్నాం

### - అసెంబ్లీలో సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఒప్పుకున్నారు. అయితే అందులో కారణాలను కూడా రేవంత్ రెడ్డి వివరించారు. తమ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోవటానికి ప్రధాన కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రైతు భరోసాపై చేపట్టిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో రాష్ట్ర సంపద మొత్తం బీఆర్ఎస్ గూటికే చేరిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇప్పటికిప్పుడు ఆ పార్టీ తలచుకుంటే రాష్ట్రానికి ఉన్న రూ. 7 లక్షల కోట్ల అప్పు కట్టేయగలదంటూ రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. అధికారంలో ఉన్నన్ని రోజులు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఒక్కదాన్ని వ్యాపారంగానే మార్చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం

2లో..

## అది భూ భారతి కాదు భూ హారతి

### - తిరోగమన చర్య అన్న ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్** కాంగ్రెస్ ప్రభుత్వం భూముల కోసం తీసుకొచ్చిన భూభారతి చట్టం, భూ హారతి అవుతుందని భూభారతి బిల్లుపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శాసన మండలిలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత భూమోసాలు పోయాయి. తెలంగాణ రైతుకు రక్షణ కవచం ధరణి. అలాంటి ధరణితో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర ఎన్నటికీ క్షమించదు. రాష్ట్ర ప్రజలు, రైతులు వెంటబడి మరీ ధరణిని తిరిగి సాధించుకుంటారని నమ్మకం ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి ఒక తిరోగమన చర్య. ఆ చట్టం కచ్చితంగా భూహారతి అయ్యేటట్లు కనిపిస్తుంది. ఆ భూ మాత పోర్టల్ భవిష్యత్తులో భూమేతకే దారి తీస్తుంది. బీఆర్ఎస్ అంటే భూ రక్షణ సమితి అని రైతులు, ప్రజలు భావిస్తున్నారు. భూమి కోసం ప్రాణమిచ్చేది ఒకరు సైనికుడు అయితే, మరొకరు రైతు. ధరణిలో ఏమైనా సమస్యలు కనిపిస్తే వాటిని పరిష్కరించుకొని ముందుకెళ్లాలి. కానీ ఆ వ్యవస్థనే రద్దు చేయడం సరికాదు. ధరణిలో కుట్ర జరిగిందని

2లో..

# నా వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నారు

### - రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై అల్లు అర్జున్ రియాక్షన్



**హైదరాబాద్** 'పుష్ప 2' పెయిడ్ ప్రీమియర్ రోజు సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతి చెందిన విషయం అల్లు అర్జున్ కు తెలుసు అని, ఆయనకు ఏసీపీ చెప్పినప్పటికీ వినిపించుకోలేదని అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. బన్నీ అరెస్ట్, జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత సినీ ప్రముఖులు అల్లు ఇంటికి వెళ్లడంపైనా విమర్శలు చేశారు. రేవతి ఇంటికి ఎవరూ వెళ్లలేదని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరు మృతి చెందారని చెబితే 'మన సినిమా హిట్' అని అల్లు అర్జున్ అన్నట్టు అసుదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. దీనిపై అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టారు. ఆయన ఏం చెప్పారంటే?

**- అందులో ఎవరి తప్పు లేదు**


**- అల్లు అర్జున్**

సంధ్య థియేటర్ దగ్గర జరిగింది దురదృష్టకరమైన ఘటన అని, అందులో ఎవరి తప్పు లేదని, అదొక యాక్సిడెంట్ అని అల్లు అర్జున్ చెప్పారు. జనాలకు మంచి ఎక్స్‌పీరియన్స్

2లో..

# అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా

### - 8 కీలక బిల్లుల ఆమోదం



**హైదరాబాద్** తెలంగాణ శాసనసభ సమావేశాలు శనివారం నాడు నిరవధికంగా వాయిదా పడ్డాయి. మొదట శాసనసభ, తరువాత శాసన మండలి సెషన్ ముగిసింది. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగిన శాసనసభ సమావేశాలు ముగిశాయి. మొత్తం 37 గంటల 44 నిమిషాల పాటు శాసనసభ జరిగింది. మొత్తం సభ్యులలో 71 మంది సభ్యులు సభలో మాట్లాడారు. శాసనమండలి 28.3 గంటలు జరగగా, మండలిలో సభ్యులు 38 ప్రశ్నలు వేయగా వాటికి సంబంధిత సభ్యులు సమాధానం ఇచ్చారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో 8 బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది అని పేర్కొన్నారు.

**- అసెంబ్లీ ఆమోదం తెలిపిన**

**బిల్లులివే..**

పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, మున్సిపల్ చట్ట సవరణ బిల్లు, భూ భారతి 2024, తెలంగాణ యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లు, గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లు, యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యూకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ చట్ట సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ సవరణ బిల్లు, తెలంగాణ పేమెంట్స్ ఆఫ్ శాలరీస్ అండ్ పెన్షన్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్ క్వాలిఫికేషన్ సవరణ బిల్లుకు ఈ సమావేశాల్లో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపింది. 'గురుకులాల్లో మౌలిక సదుపాయాలు, తెలంగాణ ప్రభుత్వ అప్పులు, రాష్ట్ర టూరిజం పాలసీ, రైతు భరోసా లాంటి ముఖ్యమైన అంశాలపై చర్చించాం. మహిళా యూనివర్సిటీకి గత ప్రభుత్వం చట్టబద్ధత కల్పించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ వీరనారి చాకలి ఐయిలమ్మ

2లో..

# ఏసుక్రీస్తు అంటేనే శాంతికి చిహ్నం

**- శ్రీలత బద్రు నాయక్**

**-పాస్టర్ ఉషా కిరణ్, జిఎస్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో వేడుకలు**

**-డిప్యూటీ మేయర్ శివకుమార్ తదితరులు హాజరు**





**అక్షర శోధన న్యూస్: డిసెంబర్ 22 మేడిపల్లి** డిసెంబర్ 25 ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ వేడుకలు పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి కెనరా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. బాప్టిస్ట్ చర్చి నిర్వాహకుల ఆహ్వానం మేరకు అతిథులుగా ఫిర్జాదిగూడ మున్సిపాల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్ అనంతరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్ తదితరులు హాజరై ఆ ఏసుక్రీస్తు పుట్టినరోజు పురస్కరించుకొని దేవుడి బిడ్డలకు సందేశాన్ని అందజేశారు. ఈ మేరకు ఏసుక్రీస్తు సెమీ





క్రిస్మస్ వేడుకలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. క్రైస్తవులు అంటేనే శాంతి, ప్రేమ, ఆప్యాయతలకు మారుపేరని, భక్తి శ్రద్ధలతో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని, ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని సెమీ క్రిస్మస్ వేడుకలు హాజరైన అతిథులు ప్రసంగించారు. ఈ క్రిస్మస్ వేడుకలను నిర్వహించిన చర్చి పాస్టర్ ఉషా కిరణ్, చర్చి ప్రధాన కార్యదర్శి గూగులోత్ శ్రీనివాస్ నాయక్, మధుబాబు, మెర్లిన్, స్వప్న, రాబర్ట్ అనేక మంది చర్చి ప్రతినిధులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు రాక్ చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు


**-పాస్టర్ కిషన్ రాజ్ ఆధ్వర్యంలో యేసుక్రీస్తు జన్మదిన వేడుకలు**

**-అతిథులుగా మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ హాజరవుతారు**

**అక్షర శోధన న్యూస్: డిసెంబర్ 22 బోడుప్పల్** బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ ఎంఐఎం కాలనీ భీమిరెడ్డి కాలనీ మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి రాక్ చర్చ్ పాస్టర్ కిషన్ రాజ్ అధ్యక్షతన ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు నేడు నిర్వహించడానికి సన్నాహాలు కొనసాగుతున్నాయి. ఈ మేరకు పాస్టర్ కిషన్ రాజ్ మాట్లాడుతూ.. రాక్ చర్చిలో చర్చి ప్రతినిధులు, సంఘ సేవకులు, దేవుని బిడ్డలు ముఖ్యంగా యువత ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆ విశ్వశాంతి దూత ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం చర్చి దేవుని బిడ్డలకు డ్రెస్సెస్, బెడ్ షీట్స్, ఫ్రూట్స్ తదితరులు అందించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అతిథులుగా మేయర్ అజయ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ పద్మా రెడ్డి తదితరులు



హాజరవుతారని తెలిపారు.




# కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

**సిద్దిపేట జిల్లా కొమురవెల్లి అక్షర శోధన న్యూస్ : డిసెంబర్ 22 ఆదివారం** తెలంగాణ రాష్ట్రం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి ప్రసిద్ధ దేవాలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానంలో స్వామివారి కళ్యాణ మహోత్సవంతో పాటు బ్రహ్మోత్సవాలకు ఈసారి కూడా ఏర్పాట్లు బ్రహ్మాండంగా జరుగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలు 2024 డిసెంబర్ 29 నుండి 2025 మార్చి 24 వరకు వివిధ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

1. 29-12-2024 (ఆదివారం)
దృష్టికుంభం, స్వామివారి కళ్యాణం, రుద్రాభిషేకం, రథోత్సవం.
2. 30-12-2024 (సోమవారం)
లక్ష బిల్వార్చన.
3. 26-02-2025 (బుధవారం)
మహాశివరాత్రి ఉత్సవాలు, లింగోద్భవం, పెద్దపట్నం.
4. 23-03-2025 (ఆదివారం)




అగ్నిగుండ ప్రజ్వలన.
5. 24-03-2025 (సోమవారం)
అగ్నిగుండంలో ప్రవేశం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా భక్తులు అన్నదాన పథకంలో భాగమై, శాశ్వత నిత్యకళ్యాణంలో పాల్గొని



తమ జీవితాన్ని తరింపజేసుకోవాలని కోరారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.
కాంటాక్ట్: 9491000652.

# ఎమ్మార్వో హసీనాను కలిసిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**అక్షర శోధన న్యూస్ : డిసెంబర్ 22 మేడిపల్లి** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ 12వ డివిజన్ ఇంచార్జ్ చంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల్ ఎమ్మార్వో ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నేత బద్దుల సత్యనారాయణ, బి ఎం సి బి ఆర్ ఎస్ పార్టీ 12వ డివిజన్ అధ్యక్షుడు తాడూరి శివకుమార్ ,ప్రధాన కార్యదర్శి పాతకోటి దేవరాజ్, పూలకాండ వెంకట్ రెడ్డి పొట్ట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శాసన సభలో సీఎం ప్రసంగంపై
# బీఆర్ఎస్ అభ్యంతరం, నిరసన

**హైదరాబాద్** రైతు భరోసా పై స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సభను తప్పుదోవ పట్టిస్తున్నాడు అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభ్యంతరం వ్యక్తం చేసారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు అమలు చేయలేకపోతున్నాం అంటూ సీఎం చెప్పకనే సభలో చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు, కౌలు రైతులకు మేము ఇద్దాం అనుకున్న డబ్బులు లేవు అనడం పరోక్షంగా హామీలు అమలు చేయలేము అని చెప్పినట్లే నని అన్నారు.

# నా వ్యక్తిత్వాన్ని కించపరుస్తున్నారు

అందించాలని అనుకున్నాం. పోలీసులు ప్రొటెక్షన్ ఇవ్వాలని అనుకున్నారు. "అదొక హ్యూమన్ యాక్సిడెంట్. ఎవరి కంట్రోల్ లో లేదు. రేవతి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. థియేటర్లకు వచ్చిన మనుషులను నవ్వించి బయటకు పంపించాలని అనుకునే వ్యక్తిని. థియేటర్ అనేది టెంపుల్ లాంటిది. అక్కడ యాక్సిడెంట్ జరిగితే నా కంటే బాధ పడే వ్యక్తి ఎవరైనా ఉంటారా? శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి ప్రతి గంటకు నేను అప్డేట్స్ తెలుసుకుంటున్నాను" అని అల్లు అర్జున్ చెప్పారు.సంధ్య థియేటర్‌లో అభిమానులతో కలిసి పెయిడ్ ప్రీమియర్ చూస్తున్న టైంలో బయట జరిగిన తొక్కిసలాట, అభిమాని రేవతి మృతి గురించి తనకు నిజంగా తెలియదని అల్లు అర్జున్ తెలిపారు. సినిమా (పుష్ప 2) పెద్ద సక్సెస్ అయినా సరే సక్సెస్ మీట్ పెట్టలేదని, ప్రోగ్రామ్స్ అన్నీ క్యాన్సిల్ చేశానని అల్లు అర్జున్ చెప్పారు. మూడేళ్లు కష్టపడి చేసిన సినిమా థియేటర్లో ఎలా ఉందో చూడలేదని ఆయన చెప్పారు. "నేను ఉన్న చోట ఘటన జరిగింది. అందుకు క్షమాపణలు కోరుతున్నాను. కానీ, అందులో నా ప్రమేయం లేదు. నేను అలా అన్నానని, ఇలా అన్నానని ఎవరెవరో ఏవేవో చెబుతున్నారు. కాళ్ళూ చేతులు విరిగిపోతే పర్వాలేదని అన్నానని అంటున్నారు. అటువంటి మాటలు విన్నప్పుడు బాధగా ఉంటుంది. నేషనల్ మీడియా ముందు అలా చెప్పడం నా క్యారెక్టర్ ను తప్పుగా చిత్రీకరించడం. నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తుంటే బాధగా ఉంది. నేను అందరినీ గౌరవిస్తా. నా గురించి తప్పుడు ప్రచారం జరుగుతుండటంతో క్లారిటీ ఇవ్వడానికి వచ్చాను" అని అల్లు అర్జున్ తెలిపారు.సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాట, రేవతి మృతి దురదృష్టకరమైన ఘటన అని అల్లు అర్జున్ చెప్పారు. ఇంకా ఆయన మాట్లాడుతూ "మూడేళ్లు కష్టపడి చేసిన సినిమా. కోట్లకు విక్రయించాం అనుక నాకు ఓ బాధ్యత ఉంటుంది. సినిమా ఎలా ఉందో చూడాలని థియేటర్ కు వెళ్లాను. అంతే తప్ప బాధ్యతారాహిత్యంగా లేను. అదే థియేటర్ దగ్గరకు గత 20, 30 ఏళ్లుగా వెళ్తున్నాను. బోలెడు సినిమాలకు వెళ్లాను. ఎప్పుడూ ఇటువంటి ఇటువంటివి జగరలేదు" అని చెప్పారు.పోలీసు పర్మిషన్ లేకుండా సంధ్య థియేటర్ దగ్గరకు వెళ్లానని చెబుతున్నారని, అది పూర్తిగా అబద్ధం అని అల్లు అర్జున్ క్లారిటీ ఇచ్చారు. ఇంకా ఆయన మాట్లాడుతూ "పర్మిషన్ వచ్చిందని థియేటర్ యాజమాన్యం చెప్పారు. అందుకే వెళ్లాను. వెళ్లేసరికి పోలీసులు క్లియర్ చేస్తున్నారు. వాళ్ళ డైరెక్షన్ లో వెళుతున్నాను. ఒకవేళ పర్మిషన్ లేకపోతే పోలీసులు వెనక్కి వెళ్లిపొమ్మని చెప్పేవారు. అప్పుడు వెళ్ళిపోతాం. పోలీసులు క్లియర్ చేస్తుంటే పర్మిషన్ ఉందనుకుని వెళ్లాను. రోడ్ షో చేయలేదు. థియేటర్ దగ్గరకు కొన్ని మీటర్ల దూరంలో కార్ ఆగింది. ఒక పాయింట్ తర్వాత బోలెడు మంది జనాలు వస్తారు. 'మీరు ఒక్కసారి చెయ్యి ఊపండి. వాళ్ళు వెళ్ళిపోతారు' అని బౌన్సర్లు, పోలీసులు చెబుతారు. అందుకే హ్యాండ్ వేవ్ ఇస్తాం. సెలబ్రిటీలు ఎవరినైనా అడగండి వేవ్ చేస్తే ఫ్యాన్స్ కదులుతారు. వేలమంది ఫ్యాన్స్ వచ్చినప్పుడు కారులో కూర్చుంటే పొగరు చూపించినట్టు ఉంటుంది. నేను చెబితేనే ఫ్యాన్స్ అక్కడ నుంచి కదులుతారు" అని చెప్పారు.థియేటర్ లోపల బన్నీ దగ్గరకు పోలీసులు వెళ్లి రేవతి మృతి విషయం గురించి చెప్పినట్టు ప్రచారం జరుగుతోంది. దానిని అల్లు అర్జున్ ఖండించారు. "నా దగ్గరకు ఏ పోలీస్ రాలేదు. నాతో ఏం చెప్పలేదు. మా మేనేజ్మెంట్ వచ్చి 'బయట ఓవర్ క్రౌడ్ అవుతోంది. మీరు వెళ్లిపోండి' అని చెప్పారు. పోలీసులకు ప్రాబ్లమ్ అవుతుందని చెప్పారు. సినిమా మొదలైన కాసేపటికి నా భార్యతో కలిసి నేను బయటకు వచ్చేశా. మరుసటి రోజు వరకు నాకు తెలియదు. రేవతి మృతి గురించి మర్నాడు తెలిస్తే షాక్ అయ్యా. నా కొడుకు, నా కూతురు థియేటర్ లోపల ఉన్నారు. అలా జరిగిందని తెలిస్తే ఎవరైనా సరే పిల్లల్ని తీసుకు వెళతారు కదా! నేను అలా చేయలేదు. పిల్లల్ని వదిలేసి నేను వెళ్ళిపోయా. అటువంటిది చనిపోయిన విషయం తెలిసి కూడా సినిమా చూశానని చెబుతున్నారు.రెండో రోజు రేవతి విషయం తెలిశాక మా వాసు (బన్నీ వాస్)కి ఫోన్ చేసి వెంటనే వాళ్ళను కలవమని చెప్పాను. నేను కూడా వెళ్లాలని అనుకున్నాను. నన్ను ఆస్పత్రికి రావొద్దని బన్నీ వాస్ అన్నాడు. తర్వాత నా మీద కేస్ ఫైల్ అయినట్టు తెలిసింది. అందుకే కలవలేదు. లీగల్ టీమ్ కలవొద్దని చెప్పలేదు.

# సీఎం రేవంత్ వైల్డ్ ఫైర్

బాలుడ్ని మాత్రం ఎవరూ పరామర్శించలేదన్నారు. అల్లు అర్జున్‌కు కాలు పోయిందా కన్ను పోయిందా దేనికి పరామర్శలని ప్రశ్నించారు. ఆస్పత్రిలో ఉన్న బాలుడిని మాత్రం ఎందుకు పట్టించుకోరని నిలదీశారు. సినిమా వాళ్ల వ్యాపారం చేసుకోవాలని కానీ ప్రాణాలతో చెలగాటం ఆడితే మాత్రం అస్సలు ఊరుకునేది లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. తాను సీఎంగా ఉన్నంత కాలం టికెట్ రేట్లు, బెన్‌ఫిట్ షోలు ఉండవని బల్లగుద్ది చెప్పారు. మరోవైపు తాము అధికారంలో ఉన్నంత కాలం మీ ఆటలు సాగవంటూ సినిమా వాళ్లకు మాస్ వార్నింగ్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి.

# రైతు భరోసాపై క్లారిటీ ఇవ్వండి

రైతుభరోసాపై చర్చ జరుగుతోందని.. సభ్యుల సూచనల మేరకు సాయం అందిస్తామన్నారు. ఆ తర్వాత రైతుభరోసా పంట పెట్టుబడి సాయం ఎలా అందించేది వెల్లడిస్తామన్నారు. తమ ప్రభుత్వం కేవలం సాగులో ఉన్న భూములకే మాత్రమే పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. సభలో సభ్యుల సూచనలు తీసుకున్న తర్వాతే కేబినెట్ నిర్ణయం ద్వారా అమలు చేస్తామన్నారు.

# టాలీవుడ్ పై 'పుష్ప 2' ఎఫెక్ట్

ధైర్యం చెప్పడానికి, బాలుడ్ని చూసేందుకు హాస్పిటల్ కు వచ్చాను. ప్రతీక్ ఫౌండేషన్ నుంచి రూ. 25 లక్షలు ఇచ్చాను. బాలుడి ఆరోగ్యం కోసం అయ్యే ఖర్చు బాధ్యత ప్రభుత్వం చూసుకుంటుంది. తెలంగాణలో రాబోయే రోజుల్లో బెనిఫిట్ షోస్ ఉండవు. ఏదైనా సందేశాత్మక సినిమాలు, దేశం కోసం తీసే సినిమాలు, తెలంగాణ చరిత్రపై సినిమాలు వస్తే అప్పుడు బెనిఫిట్ షోలకు అనుమతిపై ఆలోచిస్తాం. రేవతి భర్తకు చాలా అప్పులున్నాయి. పిల్లల ఖర్చు చూస్కునే ప్రయత్నం చేస్తాను. శ్రీతేజ్ ఆరోగ్యం కుదుట పడేందుకు చాలా సమయం పట్టే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పారు. శ్రీతేజ్ ఆరోగ్యం మెరుగుపడి మాటలు వస్తాయో, లేదో చెప్పలేమని వైద్యులు చెప్పారని' కోమటిరెడ్డి తెలిపారు. కిమ్స్ హాస్పిటల్‌లో శ్రీతేజ్ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం అందించిన తరువాత మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. 'నేను కూడా పుష్ప 2 సినిమా చూశాను. అదేమైన దేశ భక్తికిగానీ, తెలంగాణ చరిత్రకిగానీ సంబంధించిన సినిమానా?. 3 గంటలు సినిమా చూసే సమయంలో మనం చాలా పనులు చేసుకోవచ్చు. మేం కూడా క్షమాపణ చెప్తున్నాం. సినిమాలతో యువత చెడిపోతుంది. మేసేజ్ ఓరియెంటెడ్ సినిమాలు అంటే వేరు. ఇకపై చారిత్రక, తెలంగాణ సినిమాలు చూస్తాను. ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలు ఉండవు. సినిమా హీరోలు కచ్చితంగా నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. మీ సినిమాలకు, ఫంక్షన్లకు గానీ పోలీసులు పర్మిషన్లు ఇవ్వకపోతే సినిమా వాళ్ళు బయటకి వెళ్లొద్దు. సినిమా ప్రీమియర్లు అంటూ బయటకి వచ్చి ఓపెన్ టాప్ కార్లలో తిరగవద్దు. ఇంకోసారి ఇలాంటివి రిపీట్ కావొద్దు. తెలంగాణ ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహిస్తుంది. నిబంధనలకు అనుగుణంగా హీరోలు, ప్రొడ్యూసర్స్ పోలీసులకు సహకరించాలి' అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకపోతున్నాం

చేసిన రుణమాఫీ రైతుల వడ్డీలకే సరిపోయిందని చెప్పుకొచ్చారు. రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్ల అప్పుల భారంతో తమకు అప్పగించినట్టుగా రేవంత్ రెడ్డి తెలిపారు. 16 మంది ముఖ్యమంత్రులు కలిసి రూ.72 వేల కోట్ల అప్పులు చేసి అనేక ప్రాజెక్టులు చేపడితే గత పదేళ్ల కాలంలోనే లక్షల కోట్ల అప్పులు చేసి కూలేశ్వరం ప్రాజెక్ట్ కట్టిందంటూ ఎద్దేవా చేశారు. తీరా చూస్తే ఆ ప్రాజెక్టు ద్వారా కొత్తగా కేవలం 50 వేల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వాళ్లు చేసిన అప్పుల వల్లే ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని అమలు చేయలేకపోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రానికి ఈ అప్పే లేకపోతే అద్భుతాలు సృష్టించే వాళ్లమని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలను అమలు చేయలేకపోవడానికి కారణం బీఆర్ఎస్ పాపాత్ములేనని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో సభలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయటంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

# అది భూ భారతి కాదు భూ హారతి

ప్రభుత్వం చెప్పడం దారుణం. తెలంగాణలో 2.8 కోట్ల ఎకరాల భూమి ఉండగా అందులో 1.5 కోట్ల ఎకరాలు సాగు చేస్తున్నారు. మరో 17.8 లక్షల ఎకరాల భూమి వివాదాల్లో ఉంది. గతంలో కౌలుదారులు కేసులు వేస్తే 20 నుంచి 25 ఏళ్ల పాటు రైతులు కోర్టుల చుట్టు తిరగాల్సి వచ్చేది. కేసీఆర్ రైతుకు మాత్రమే భూమి యాజమాన్య హక్కు ఉండేలా చేశారు. రైతుల భూమికి భద్రత కల్పించింది కేసీఆర్. ధరణి వల్ల భూ సమస్యలు పరిష్కారమయ్యాయి. 100 రోజుల్లో దాదాపు 35749 ఉద్యోగులు రెవెన్యూ రికార్డులను ప్రక్షాళణ చేశారు. అనంతరం భూమి వివరాలను ధరణిలో ఎక్కించారు. ధరణి కన్నా ముందు చార్మినార్ కూడా రిజిస్ట్రేషన్ చేసే పరిస్థితి ఉండేది. బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణితో ప్రభుత్వ భూములను కాపాడింది. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత ఒక్క గుంట ప్రభుత్వ భూమి కూడా అన్యక్రాంతం కాలేదు. భూ రిజిస్ట్రేషన్ల వ్యవస్థను బీఆర్ఎస్ సర్కార్ ప్రజలకు చేరువ చేసింది. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకేసారి చేయడం వల్ల పని 42 నిమిషాల్లో పూర్తయ్యేది. భూ రికార్డుల సరిగ్గా ఉండడం వల్ల భూములు రేట్లు పెరిగి, రాష్ట్ర సంపద పెరిగింది. మ్యాన్యువల్ పహాణీల వల్ల పలు వివాదాలు ఏర్పడేవి. ధరణి పోర్టల్ ఆ సమస్యను తీర్చింది. భూరికార్డులు, యాజమానుల పేర్లు స్పష్టంగా ఉండడం వల్ల రైతులకు రైతు బంధు అందింది. దాదాపు 66 లక్షల మందికి రైతులకు రైతు బంధు అందించాం. గతంలో పంట రుణాలు వచ్చేవి కావు. ధరణి వచ్చిన తర్వాత బ్యాంకులు పంటలకు లోన్స్ ఇవ్వడం మొదలుపెట్టాయి. తద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి రైతులు విముక్తి కల్పించాం. ధరణి పోర్టల్ ముందు లక్షలాది మంది ప్రజలు, రైతులు ఇబ్బందులకు గురయ్యారు. భూదాన్, అటవీ, ప్రభుత్వం భూములు అన్యక్రాంతం కాకుండా ఉండేందుకు వాటిని పార్ట్ బీ లో చేర్చాం. ఎంజాయ్ మెంట్ సర్వే చేయిస్తామని ప్రభుత్వం చెబుతుంది. పల్లెలు ప్రశాంతంగా ఉండాలంటే ఎంజాయ్ మెంట్ సర్వే తేనెతుట్టెను కదిలించొద్దు. మళ్లీ 32 కాలమ్ లతో పహాణీలను రాయడం మొదలుపెడితే మళ్లీ పాత వ్యవస్థ వస్తుంది. రైతుల మధ్య వివాదాలు తలెత్తి కేసుల భారం, ఆర్థిక భారం అవుతుంది. ఒకే సారి కాకుండా దశల వారీగా రీసర్వే చేయాలి. ఎవరూ ట్యాంపర్ చేయడానికి వీలు లేకుండా పాస్ బుక్ లు ఉన్నాకా భూధార్ కార్డు అవసరం ఏంటి.? ఖాతా నెంబరు ఉన్న తర్వాత భూదార్ నెంబరు ఎందుకన్నది ప్రజల్లో అనుమానాలు కలుగుతున్నాయి. ప్రజలను అయోమయానికి గురిచేస్తున్న ప్రభుత్వ హైదరాబాద్ చుట్టుముట్టున్న ఆబాదీ భూములపై కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దల కన్ను పడిందని ప్రచారంలో ఉంది. భూభారతి వల్ల తప్పు జరిగితే ప్రభుత్వ ఉద్యోగులకు శిక్ష వేస్తామని భయపెట్టడం సరికాదు. భూభారతిలో కౌలుదారులు, అనుభవదారుల కాలమ్ పెట్టే ఆలోచనపై వెనక్కి తగ్గాలి. కౌలుదారులను వేరే విధంగా ఆదుకోవాలి' అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు.

# అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా

పేరిట మహిళ యూనివర్సిటీకి చట్టబద్ధత కల్పించింది. తెలంగాణ తల్లి విగ్రహం పైన సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. సభ నిర్వహణపైన మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ సభ్యులకు లేదు. తెల్లవారుజామున 3 గంటల వరకు మేం సభను నడిపాం. మా చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. మేం ఎక్కడా పారిపోలేదు. శిక్షణా తరగతులకు రాకుండా బీఆర్ఎస్ పారిపోయింది. శిక్షణా తరగతులకు గైర్హాజరుతో స్పీకర్, మండలి ఛైర్మన్ పైన బీఆర్ఎస్ సభ్యులకు ఉన్న గౌరవం ఏంటో తేలిపోయింది. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని ఎన్నికల సమయంలో చెప్పాం. ఇప్పుడు అసెంబ్లీలో తెలంగాణ భూభారతి చట్టాన్ని ప్రవేశ పెట్టి, ఆమోదింపచేశాం. రాష్ట్రంలో కొత్త మున్సిపాలిటీలు, కొత్త కార్పొరేషన్ల బిల్లును తీసుకొచ్చాం. ప్రతిపక్ష పార్టీ సభ్యుల సలహాలు సూచనలతో ముందుకు వెళ్లాం. ప్రజాస్వామిక పద్ధతిలో యేడాది నుంచి ఒక్క సస్పెన్షన్ లేకుండా సభను నిర్వహించాం. అధికార పార్టీ కాంగ్రెస్ సభ్యులు మొత్తం 6.23 గంటలు మాట్లాడారు.

ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు 5.6 గంటలు మాట్లాడగా, బీజేపీ సభ్యులు 3.20 గంటలు, ఎంఐఎం సభ్యులు 3.39 గంటలు మాట్లాడగా, సీపీఐ సభ్యుడు కూనంనేని 1.56 గంటలు సభలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వరని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేశారు. దీనిపై సభలో అన్ని పక్షాల అభిప్రాయం తీసుకున్నాం. ప్రతిపక్షం కోరిక మేరకు గురుకులాల్లో సదుపాయాల పైన చర్చించాం. హైడ్రా పై ప్రభుత్వ ఆలోచన విధానాన్ని, ప్రతిపక్షాల అనుమానాలకు సభలో సమాధానం ఇచ్చింది. మూసి ప్రక్షాళన లో పేదలకు అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశాం. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమావేశాలు నిర్వహించాం. స్పీకర్ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు సభను అడ్డుకోవడానికి చేసిన ప్రయత్నాలను ఖండిస్తున్నాం. అధికార పార్టీ కాంగ్రెస్ సభ్యులు 6 గంటలు మాట్లాడితే, బీఆర్ఎస్ నేతలు 5 గంటలు మాట్లాడారు. కానీ స్పీకర్ పైన దాడి చేయడానికి ప్రయత్నం చేయడం, కాగితాలు విసరడం వల్లనే వల్లనే మార్షల్స్ ను సభలో మోహరించాం. గత ప్రభుత్వం పెట్టిన నిబంధనలే అసెంబ్లీలో ఉన్నాయి. బీఆర్ఎస్ సభ్యులు వాళు పెట్టిన నిబంధనలను వాళ్లే పాటించలేదు. సభను కొంత మంది సభ్యులు అడ్డుకున్నా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చాలా ఓపిక గా వ్యవహరించి, చర్యలు తీసుకోకుండా అవకాశం ఇచ్చారు. ఎంత పెద్ద వారైనా మానవీయ కోణం మరిచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినిమా ఇండస్ట్రీ ముఖ్యమే. వారి అభివృద్ధికి నిర్ణయాలు తీసుకున్నాం. కానీ థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన మహిళ కుటుంబాన్ని సినిమా వాళ్లు పరామర్శించలేదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేయడం వాస్తవం అన్నారు.



## న్యాయ పోరాటంలో
# అనుమప పరమేశ్వర్

మలయాళ అగ్ర నటుడు సురేశ్‌గోపి, అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో రూపొందిన చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'(జె.ఎస్.కె). యదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రవీణ్ నారాయణన్ దర్శకుడు.

జె.ఫణీంద్రకుమార్ నిర్మాత. ఉత్కంఠకు గురిచేసే కోర్ట్ డ్రామాగా ఈ సినిమా రూపొందిందని, జానకి అనే స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని కోర్టు ద్వారా ఎలా ఎదుర్కొన్నది అనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని, కేసు వాదించే లాయర్‌గా సురేశ్‌గోపీ నటించారని, ఫిబ్రవరిలో సినిమాను విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు.

బైజు సందోష్, మాధవ్ సురేశ్‌గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: రెనదివ్, సంగీతం: గిరీష్ నారాయణన్, జిబ్రాన్, నిర్మాణం: కాస్మోస్ ఎంటైర్టైన్మెంట్స్.



# పెద్ద సినిమాకు పైరసీ కష్టాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప2 సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రూ.1500 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రూ.2000 కోట్ల దిశగా దూసుకువెళుతుంది. అయితే ఈ క్రమంలోనే చిత్రయూనిట్‌కి భారీ షాక్ తగిలింది. ఈ సినిమా ప్రింట్ ఆన్‌లైన్‌లో లీక్ అయ్యింది. సైబర్ నేరగాళ్లు పుష్ప 2 ది రూల్ మొత్తం సినిమా ప్రింట్ రూపంలో ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. దీంతో మూవీ ఈ విధంగా లీక్ కావడం వల్ల కలెక్షన్లపై దారుణంగా దెబ్బ పడే ఛాన్స్ ఉంది.

మరోవైపు చిత్రయూనిట్ కూడా ఈ విషయంను సీరియస్‌గా తీసుకోవడమే కాకుండా.. సైబర్ వింగ్‌ను కలిసినట్లు తెలుస్తుంది. దీనిపై కంప్లయింట్ ఇవ్వడంతో పాటు సినిమాను ఆన్‌లైన్ నుంచి తొలగించేందుకు చర్యలు చేపడుతుంది.

# చివరకు మిగిలేది అదే : అనన్యపాండే



'లైగర్'తో తెలుగు ప్రేక్షకులకు చేరువైన బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే.. కొత్త సంవత్సరానికి బాధ్యతగా స్వాగతం పలుకుతూ తన సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. 'ఈ ఏడాది చాలా ప్రేమను పొందాను. తనను ప్రేమించే చాలామంది వ్యక్తుల్ని కలుసుకున్నాను. రాబోవు ఏడాది ఈ ప్రేమ ఇలాగే కొనసాగాలి.

ముఖ్యంగా నాతోపాటు అందరికీ మంచి ఆరోగ్యం చేకూరాలి. ఎందుకంటే చివరకు మిగిలేది అదే..' అంటూ కాస్తంత నిర్వేదం, ఇంకాస్త వైరాగ్యాన్ని తన పోస్ట్‌లో పొందుపరచింది అనన్య పాండే. ఇదిలావుంటే.. ఆదిత్యరాయ్ కపూర్‌తో విడిపోయిన ఈ అందాలభామ ప్రస్తుతం వాకర్ బ్లాంకో అనే వ్యక్తితో రిలేషన్‌లో ఉన్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. అనంత్ అంబానీ జంతు సంరక్షణ కేంద్రమైన 'వంతారా'లో వాకర్ బ్లాంకో కీలకమైన బాధ్యతను నిర్వహిస్తున్నారు. వారిద్దరి ఇన్‌స్టా పోస్టులు కూ డా ఈ పుకార్లకు బలాన్నిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఒబామాకు నచ్చిన భారతీయ సినిమా అదే..



అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటాడు అన్న విషయం తెలిసిందే. అమెరికా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన అనంతరం ప్రజలతో మమేకం అవ్వడానికి సోషల్ మీడియాలో గడుపుతుంటాడు. అయితే ఒబామా అప్పుడప్పుడు తన ఇష్టాలను నెటిజన్లతో పంచుకుంటాడు. ఈ క్రమంలోనే 2024 ఇయర్ ముగుస్తున్న నేపథ్యంలో తనకి ఈ ఏడాది నచ్చిన కొన్ని సినిమాలను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశాడు. ఇందులో ఒక భారతీయ చిత్రం ఉండడం కూడా విశేషం. ఇంతకీ ఆ సినిమా పేరు. ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్. భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్'. ముంబయి నర్సింగ్ హోమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న విషయం తెలిసిందే. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సత్తాచాటిన ఈ చిత్రం రీసెంట్‌గా 82వ గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయ్యింది. ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా సినిమాపై ప్రశంసలు కురిపించాడు. అంతేగాకుండా.. తనకు 2024లో నచ్చిన సినిమాలలో 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' చిత్రం మొదటి స్థానంలో ఉంటుందని తెలిపాడు.

## రామ్‌చరణ్‌లో
# ఏదో శక్తి ఉంది
### - డైరెక్టర్ శంకర్




రామ్‌చరణ్‌ని చూస్తే.. తన లోపల ఏదో శక్తిని కంట్రోల్ చేసి పెట్టుకుంటున్నట్టుగా కనిపిస్తాడు. సందర్భం వచ్చినప్పుడు అది విస్ఫోటనం చెందుతుందేమో?! అనిపిస్తుంది. లోతైన భావాలను పలికించగల గొప్ప నటుడు తను. ఎంత కష్టసాధ్యమైన సన్నివేశాన్నయినా అద్భుతంగా హ్యాండిల్ చేయగల సమర్థత అతని సొంతం.' అని అగ్ర దర్శకుడు శంకర్ కొనియాడారు. ఆయన దర్శకత్వంలో రామ్‌చరణ్ నటిస్తున్న చిత్రం 'గేమ్‌ఛేంజర్'. కియారా అద్వానీ, అంజలి హీరోయిన్లు. దిల్‌రాజు నిర్మాత. సంక్రాంతి కానుకగా జనవరి 10న పాన్ ఇండియా స్థాయిలో సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ కథకు రామ్‌చరణ్‌ను ఎంచుకోడానికి గల కారణాలను తెలుపుతూ దర్శకుడు శంకర్ పై విధంగా స్పందించారు. ' 'ఆర్ఆర్ఆర్' రిలీజ్‌కి ముందే రామ్‌చరణ్ ఈ సినిమా చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ కథకు రామ్‌చరణ్ కరెక్ట్ అని దిల్‌రాజు కూడా భావించారు. నా కథల్లో యూనివర్సల్ అప్పీల్ ఉంటుంది. పెద్ద హీరో చేస్తేనే దానికి న్యాయం జరుగుతుంది. అందుకే.. అదే పర్‌ఫెక్ట్ ఛాయిస్ అని నేనూ భావించా. అవినీతిని నిర్మూలించే ఐఏఎస్ అధికారిగా ఇందులో చరణ్ కనిపిస్తారు. ఊహలకు అందని అద్భుతాలు ఇందులో ఉంటాయి.' అని శంకర్ తెలిపారు. ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ అమెరికాలో నిర్వహించనున్న విషయం తెలిసిందే. డైరెక్టర్ సుకుమార్ ఈ వేడుకకు అతిథిగా రానున్నారు. అలాగే, ఏపీ రాజధాని అమరావతిలోనూ ఓ భారీ ఈవెంట్ జరుపనున్నట్టు తెలుస్తున్నది. ఆ వేడుకకు పవన్‌కల్యాణ్ అతిథిగా రానున్నట్టు సమాచారం.

# నేను చాలా రఫ్
### - ఐశ్వర్యశర్మ

'మా నాన్న స్టేజ్ ఆర్టిస్ట్. ఆ ప్రభావం నాపై తెలియకుండానే పడింది. అందుకే కెరీర్ పరంగా వేరే ఆప్షనేం పెట్టుకోలేదు. సెకండ్ ఇంటర్ అవ్వగానే జమ్ము నుంచి ముంబై వచ్చి యాక్టింగ్ కోర్స్‌లో చేరిపోయాను. కోర్స్ అవ్వగానే ఆడిషన్స్ ఇవ్వడం మొదలుపెట్టా. కొన్ని యాడ్స్‌లో నటించా. హీరోయిన్‌గా 'డ్రింకర్ సాయి' నా తొలి సినిమా' అని తెలిపింది ఐశ్వర్యశర్మ. 'డ్రింకర్ సాయి' సినిమా ద్వారా ఆమె కథానాయికగా పరిచయం అవుతున్నది. ధర్మ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో విలేకరులతో ముచ్చటించింది ఐశ్వర్యశర్మ . 'ఇది అద్భుతమైన ప్రేమకథ. ఇందులో నా పాత్ర పేరు బాగీ. మెడికల్ స్టూడెంట్‌ని. చాలా బలమైన పాత్ర. చూడ్డానికి ఇన్నోసెంట్‌గా కనిపిస్తా. కానీ రఫ్ అండ్ టఫ్‌గా ఉంటా. రెగ్యులర్ హీరోయిన్లకు భిన్నమైన పాత్ర అనమాట. ఛాలెంజ్‌గా తీసుకొని చేశా.' అని తెలిపింది ఐశ్వర్య శర్మ. డ్రింకర్ సాయిగా ధర్మ చాలా బాగా నటించారని, సాంకేతికంగా అన్ని విధాలుగా సినిమా బావుంటుందని, అర్జున్‌రెడ్డికీ డ్రింకర్‌సాయికీ పోలిక లేదని, అర్జున్ క్లాసీ డ్రింకర్ అయితే.. సాయి మ్యాసీ డ్రింకర్ అని చెప్పింది ఐశ్వర్యశర్మ.



# నేను సోలోగా వచ్చి నాలుగేళ్లు అవుతోంది.. : రామ్‌చరణ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ శంకర్ దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నేడు అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం ఒక ఇండియన్ సినిమాను అందులో ఒక తెలుగు సినిమాను ఇండియాలో కాకుండా వేరే దేశంలో నిర్వహిస్తున్నారు. అయితే ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో భాగంగా.. ఇప్పటికే నటుడు రామ్ చరణ్‌తో పాటు నిర్మాత దిల్ రాజు, దర్శకుడు శంకర్‌లు డల్లస్‌లో ల్యాండ్ అయ్యారు. రామ్ చరణ్ అమెరికాకు చేరుకోగానే మెగా అభిమానులు నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అయితే ప్రీ రిలీజ్ వేడుకకు ముందు ప్రెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో రామ్ చరణ్ మాట్లాడుతూ.. తన సినిమా సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుందని తెలిపాడు. "నేను సోలోగా వచ్చి నాలుగు ఏండ్లు అవుతుంది. చివరిగా నా బ్రదర్ తారక్‌తో కలిసి ఆర్ఆర్ఆర్ సినిమా చేశాను. ఇప్పుడు వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కోసం చాలా కష్టపడ్డాం. ఈ సినిమాతో మిమ్మల్ని అస్సలు నిరాశపరచము. అది మనందరికీ అద్భుతమైన సంక్రాంతి అవుతుందంటూ" రామ్ చరణ్ చెప్పుకోచ్చాడు.